**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేది: 3 సెప్టెంబర్, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ఎస్టీ వాల్మీకి తెగ ను ప్రభుత్వ వెబ్‌సైటు నుంచి తొలగించిన నిందితులపై ఎస్సీ,ఎస్టీ ఎట్రాసిటీ కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయాలని కోరుతూ...**

**ఆర్యా,**

భారత రాష్ట్రపతి గెజిట్ ప్రకారం విశాఖపట్నం, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలో ఎస్టీ వాల్మీకి తెగకు చెందిన గిరిజనులు జీవిస్తున్నారు. బ్రిటిష్ కాలం నుండి వెనుకబడిన వాల్మీకి తెగను కేంద్ర ప్రభుత్వ సమగ్ర సర్వే అనంతరం 1950లో ఎస్టీ జాబితాలోకి చేర్చారు. ఎస్టీ తెగను మార్పు, చేర్పు చేసే అధికారాన్ని ఆర్టికల్ 342 క్లాజ్ 1, 2 ద్వారా రాష్ట్రపతి గారికి, పార్లమెంట్‌కు మాత్రమే భారత రాజ్యాంగం కల్పించింది. రాజ్యాంగాన్ని ధిక్కరించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎస్టీ వాల్మీకి తెగను ప్రభుత్వ వెబ్‌సైటు నుండి తొలగించారు. విద్యాశాఖ అధీనంలో స్కూల్, కాలేజి అడ్మిషన్ (చైల్డ్ ఇన్ఫో)లో ఎస్టీ వాల్మీకి తెగను తొలగింపుపై గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. జగనన్న చేయూత పథకంతోపాటు మరో 10 రకాల పథకాలను ఆన్ లైన్ చేయడానికి కేస్ట్ వెరిఫికేషన్ కోలంలో ఎస్టీ వాల్మీకి తెగ నవశకం వెబ్‌సైట్‌లో కనిపించడంలేదు. సచివాలయంలో ఆన్‌లైన్ చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. గిరిజనుల ఫిర్యాదుతో చైల్డ్ ఇన్ఫోలో పునరుద్ధరణ చేసినా ఇప్పటికి పూర్తిగా సమస్య పరిష్కారం కాలేదు. చైల్డ్ ఇన్ఫో, నవశకం మొదలగు ప్రభుత్వ వెబ్‌సైటులో ఎస్టీవాల్మీకి తెగను కేస్ట్ వెరిఫికేషన్ కోలంలో ఆన్‌లైన్ చేయాలంటే ఎస్టీ వాల్మీకి అభ్యర్థి వ్యక్తిగత డిక్లరేషన్ ఇవ్వాలని నిబంధనలు పెట్టడం దారుణం. ప్రభుత్వ వైఖరితో ఎస్టీ వాల్మీకి తెగ గిరిజనులు తీవ్రమైన మనోవేదనకు గురయ్యారు. స్కూల్, కాలేజ్ అడ్మిషన్ కోసం ఆందోళన చెందుతున్నారు. సాంకేతిక లోపంతో డిస్‌ప్లే కాలేదని, గత రెండు నెలల నుండి అధికారులు పొంతన లేని సమాధానం చెబుతున్నారు. ఇది ఎస్టీ వాల్మీకి సమస్య కాదు. తొలగించిన నిందితులను నేటికి గుర్తించలేదు. కనీసం విచారణకు కూడ తమ ప్రభుత్వం ఆదేశించలేదు. సున్నితమైన సమస్యను జాప్యం చేసి జటిలం చేయడం మంచిది కాదు. ఉమ్మడి గిరిజన తెగల సమస్యగా గుర్తించి రాజ్యాంగాని ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు ఏ తెగ వారికి పునరావృతం కాదని భరోసా ఇవ్వాలని, ఎస్టీ వాల్మీకి తెగల మనోభావాలను అర్థం చేసుకొని సమస్యను అత్యంత వేగంగా పరిష్కరించాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి